Legislative Assembly ... time by the A P

Registered No. HSE/49. [Price : Rs.3.00 Paise

Passed second time by the A P
Legislative Assembly

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 2] AMARAVATI, MONDAY, 20th JANUARY, 2020.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th January, 2020.

## L. A. BILL No. 2 of 2020.

**A BILL TO REPEAL THE ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY ACT, 2014 AND TO PROVIDE FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth Year of the Republic of India as follows:—

1. (1) This Act may be called the Andhra Pradesh Capital Region Development Authority Repeal Act, 2020. — Short title and commencement.

(2) It shall come into force at once.

2. The Andhra Pradesh Capital Region Development Authority Act, 2014 (hereinafter referred to as the Principal Act) is hereby repealed except to the extent hereinafter saved and provided. — Repeal of Act 11 of 2014.

3. On repeal of the Principal Act, — Transitional Provisions and Savings.

(a) The Andhra Pradesh Capital Region Development Authority (hereinafter referred to as APCRDA) as constituted under Section 4 of the Principal Act shall cease to exist.

(b) The areas within the jurisdiction of APCRDA under the principal Act, viz., the A.P. Capital Region shall be deemed to be constituted as Amaravati Metropolitan Region Development Area under the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Act, 2016 notwithstanding the procedure contained in Section 3 of the said Act. The Metropolitan Region and Urban Development Authorities constituted under Section 4 of the said Act to be named as the Amaravati Metropolitan Region Development Authority (hereinafter referred to as the AMRDA) shall be notified by the Government on the cessation of APCRDA.

Act 5 of 2016.

(c) All the assets and liabilities, both current and contingent, bonds issued by the APCRDA with Guarantee of the Government under Section 28(4) of the Principal Act shall stand transferred to and shall vest in AMRDA as constituted under Scction 3(l)(b). The Government shall continue to be the guarantor for all such loans availed by the APCRDA with Government Guarantee.

(d) Every person who was immediately before the repeal, employed by APCRDA shall be deemed to be employed in Amaravati Metropolitan Region Development Authority constituted under Section 3(l)(b).

Provided that the Government shall have the power to redeploy persons under the employment of APCRDA to other similar Authorities or to other local bodies in the State or to any other government department or agency subject to such guidelines as may be framed for the purpose.

(e) Person or persons who have surrendered their land for the Land Pooling Schcme under Chapter IX of the Principal Act shall be entitled to all the rights as vested in them under Chapter IX of the Principal Act, AP Capital City Land Pooling Scheme (Formulation and Implementation) Rules, 2015, (hereinafter referred to as the "Scheme') including but not limited to the right of guaranteed developed/reconstituted plot:

Provided that person or persons who have surrendered their Assigned land under the Scheme, shall be entitled to a developed plot on par with persons who have surrendered patta lands:

Provided further that the landless poor shall be paid an enhanced amount of Rs. 5000 per month per family, for the remainder of the tenure including an additional five years beyond the tenure as fixed in the Scheme:

Provided also that the land pooling farmers shall be paid annuity for an additional five years beyond the tenure fixed in the Scheme at fixed amount per annum equivalent to the annuity of the 10th year.

(f) Transferable Development Rights issued by the APCRDA, as defined under Section 2(41) of the Principal Act, shall be deemed to have been issued by AMRDA.

(g) Any land that is deemed to have vested in the Government under Chapter IX, relating to Land Pooling Scheme of the Principal Act and possession of which is taken over, shall continue to vest with the Government and AMRDA acting on behalf of the Government free from all encumbrances.

(h) Any order issued by APCRDA granting exemptions under the Principal Act shall stand saved.

(i) All the master plans, zonal development plans including town planning schemes in respect of the capital region governed by the Principal Act, and are subsisting as on the date of the repeal, shall continue to be in force for the purposes of specified land use, unless superseded or revised under the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Act, 2016 by AMRDA.

(j) The Bonds and financial instruments issued by APCRDA under - Section 28(1) of the Principal Act shall be deemed to have been issued by AMRDA and shall be redeemed in accordance with the terms of such instruments.

(k) The Regulations, Standing Orders framed and Agreements entered into under the Principal Act regarding allotment of lands enabled under Section 130 of the Principal Act shall stand saved. The further regulation of the said activity shall be undertaken by AMRDA duly governed by the provisions of the Andhra Pradesh Metropolis-: Region and Urban Development Authorities Act, 2016:

Provided that all further allotments of land, if any deemed fit by AMRDA shall be governed by the provisions of the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Act, 2016 and such Regulations as may be prescribed in this behalf.

(1) All contracts and agreements entered by or with the APCRDA, and subsisting as on today, shall be deemed to have been entered by or with the AMRDA.

(m) The social security fund operated by APCRDA for the purposes of payments under the principal Act, shall be operated by AMRDA.

Development of Amaravati Metropolitan Region Development Area.

**4.** The Government and the AMRDA shall, within the means of economic capacity and consistent with the policy of decentralized development, shall endeavour to take all steps to develop the region comprised in AMRDA.

Legal procedings

**5.** Any pending legal proceedings or cause of action existing immediately before the enactment of this repeal, by or against the APCRDA, or any person acting on its behalf, may be continued and shall be enforced by or against AMRDA.

Concession tax exemptions etc.,

**6.** All fiscal and other concessions, tax exemptions, liccnccs, benefits, privileges and exemptions granted to APCRDA as constituted under Section 4 of the Principal Act, in connection with its affairs and business under any law for the time being in force shall be deemed to have been granted to AMRDA.

Guarantee to be operative.

**7.** Notwithstanding repealing of Act, any guarantee given for or in favour of APCRDA, with respect to any loan, lease, finance or other assistance shall continue to be operative in relation to AMRDA.

Power to remove difficulties.

**8** (1) If any difficulty arises in giving effect to the provisions of this Act, the State Government may, by order , do anything not inconsistent with the provisions of this Act as may appear to it to be necessary or expedient for removing the difficulty:

Provided that no such order shall be made after the expiry of two years from the date of commencement of this Act.

(2) Every order made under this Section shall be laid, as soon as may be after it is made, before each House of Legislature.

**B. SATYANARAYANA**
**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT DEPARTMENT**

## STATEMENT OF OBJECTS AND REASONS

The formation of the State of Andhra Pradesh in the year 1956 was one of the tumultuous events of the time. The State so constituted did not cater to the aspirations of all the people of the State was reflected in the Telangana Agitation of 1969, Jai Andhra Movement in 1971 and the events leading to another Telangana Agitation in the early part of the 21st century. The events culminating in the further division of the State of A.P. into Telangana and residuary State of Andhra Pradesh vide A.P. Re-organisation Act, 2014 indicated that the State failed to integrate all the people of the State from all regions, culturally, emotionally and in sharing the fruits of development.

Soon after the bifurcation of the State, the decision making of the State in relation to various aspects of administration led to disquiet among the people, more particularly, in the manner in which the decision to locate the Capital of the State was arrived without regard to the recommendations of a Statutory Committee such as K.S. Sivaramakrishnan Committee appointed under Section 6 of the A.P Re-organisation Act, 2014. The model of governance adopted was in replication of the same pattern which was followed in the unified State of Andhra Pradesh with all seats of governance and development or.: patterns limited a capital region, aimed at creation of a 'honeypot' as referred to in Sivaramakrishnan Committee report to the deprivation of economic development of other regions.

The Government of Andhra Pradesh, after noticing the outcry among the various regions of the State demanding equal participation in the development of the State and also an entitlement to fruits of development, in order to ensure decentralized and inclusive development of all regions of the State, in the making of which, the seats of governance play an important part, sought to secure further views of the experts and other stake holders in this regard, before evolving a structured policy in respect thereof.

The Government of Andhra Pradesh vide G.O.Rt.No.585, dt. 13.09.2019. constituted a committee with the terms of reference to take a review of the development plans initiated so far and suggest comprehensive development strategy for the all-round development of the State including capital. Simultaneously the Government awarded the projcct to M/s. Boston Consultancy Group (India) Private Limited for formulation of a comprehensive growth strategy, develop the roadmap and strategic programme management support for the State of Andhra Pradesh.

In the light of the further expert committee reports, submitted by Sri K. T. Ravindran on 24.12.2019, the Government appointed a High Power Committee by G.O. Ms. No. 159 dt. 29.12.2019 to examine the recommendations of the expert committee on the concept of decentralized development and further take into account the recommendations of Boston Consultancy Group. Boston Consultancy Group submitted its report on 3.1.2020.

The High Power Committee so constituted, considered all the reports of the Committees, and after taking into account the various aspects of the subject, including historical background of the Telugu

population, the agitations in the past in the Unified State of Andhra Pradesh, and submitted a report to the Government 17.1.2020 after duly meeting the farmers of the Amaravati Region and taking into account the representations made in that regard. The High Power Committee inter alia, opined as under:

(i) Historically the three regions of the residuary State of Andhra Pradesh had distinct and different socio-economic cultural and developmental dimensions. Regional imbalances, absence of equitable growth have caused an acute sense of deprivation amongst various sections of the State population leading to disturbances in the State.

(ii) The logical solution would be to lay emphasis on distributee; development and decentralized administration to ensure that the fruits of the socio economic progress are enjoyed equally by people of various regions.

(iii) The Committee laid stress on historical commitments anc balancing regional aspirations duly respecting the regions aspirations of all the regions of the State.

(iv) With the limited means of economic capacity and the financial stress and the opportunity costs, the High Power Committee opines that deploying all the resources in one centralized decision-making region would be inequitable and inconsistent with the governmental objective of ushering in decentralized and inclusive development.

After due consideration of all the material, the High Power Committee has recommended decentralised governance and distributed development along with other recommendations for overall development of the A.P. State.

The Cabinet having deliberated on the findings of the HPC, and it recommendations, agreed with the same and decided to give such recommendations and follow-up action, a legislative support and also the statutory backing neccssary for the said purpose.

Accordingly, Government have decided to as follows,-

(i) Repeal the Andhra Pradesh Capital Region Development Authority Act, 2014 with substantive savings clauses to protect the interests of farmers.

(ii) Provide for transitional provisions including for the successor entity to APCRDA and incidental provisions.

The Bill seeks to give effect to the above decisions.

**B. SATYANARAYANA**

**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT DEPARTMENT**

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 3 of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**B. SATYANARAYANA**
**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT DEPARTMENT**

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Capital Region Development Authority Repeal Bill 2020, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**B. SATYANARAYANA**

**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT DEPARTMENT**

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2020, జనవరి 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2020లోని 2వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014ను రద్దు చేయుటకు మరియు అందుకు సంబంధించిన లేదా అనుషంగికమైన విషయములను నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ రద్దు చట్టము, 2020 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది వెంటనే అమలులోనికి రావలెను.

2. (ఇందు, ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014 ఇటు తరువాత ఇతర విధముగా పేర్కొనబడిన మరియు నిబంధించబడిన మేరకు మినహా, ఇందు మూలముగా రద్దు చేయబడినది. 2014లోని 11వ చట్టము రద్దు.

3. ప్రధాన చట్టము రద్దు తరువాత,- పరివర్తనకాలిక నిబంధనలు మరియు వ్యావృత్తులు.

(ఎ) ప్రధాన చట్టము యొక్క 4వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన (ఇందు, ఇటు పిమ్మట ఎపిసిఆర్‌డిఎగా పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అమలులో ఉండుట కోల్పోవలెను.

(బి) ప్రధాన చట్టము క్రింద అనగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం యొక్క అధికార పరిధిలోపలి ప్రాంతములు సదరు చట్టము యొక్క 3వ పరిచ్ఛేదములో గల ప్రక్రియతో నిమిత్తము లేకుండా ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ ప్రాంత మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల చట్టము, 2016 క్రింద అమరావతి మెట్రోపాలిటన్ ప్రాంతపు అభివృద్ధి ప్రాంతముగా ఏర్పాటు చేయబడునట్లు భావించబడవలెను. సదరు చట్టపు 4వ పరిచ్ఛేదము క్రింద మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థను (ఇందు ఇటు పిమ్మట ఎఎమ్ఆర్‌డిఎగా పేర్కొనబడు) అమరావతి మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పేరుతో ఎపిసిఆర్‌డిఎ రద్దు చేయబడిన మీదట, ప్రభుత్వముచే అధిసూచించబడవలెను. 2016లోని 5వ చట్టము.

(సి) ప్రస్తుతమున్న మరియు ఇకమీదట ఒనగూడునట్టి అన్ని ఆస్తులు మరియు బాధ్యతలు, ప్రధాన చట్టము యొక్క 28(4) పరిచ్ఛేదము క్రింద ప్రభుత్వ పూచీతో ఎపిసిఆర్‌డిఎచే జారీ చేయబడిన బాండ్లు పైన పేర్కొనబడిన 3(1)(బి) పరిచ్ఛేదము క్రింద నిబంధించబడినట్లుగా ఎఎమ్ఆర్‌డిఎకు బదిలీచేయబడి మరియు అందు నిహితముగావలెను. ప్రభుత్వ పూచీతో ఎపిసిఆర్‌డిఎచే వినియోగించబడిన అన్ని రుణములకు ప్రభుత్వము హామీ ఉండుట కొనసాగవలెను.

(డి) రద్దుకు ముందుగా ఎపిసిఆర్‌డిఎచే నియమించబడిన ప్రతి వ్యక్తి పరిచ్ఛేదము 3(1)(బి)క్రింద ఏర్పాటు చేయబడినట్లుగా అమరావతి మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థలో నియమించబడినట్లుగా భావించబడవలెను:

అయితే, ఎపిసిఆర్‌డిఎ క్రింద నియమించబడిన వ్యక్తులను, అదేమాదిరి ప్రాధికార సంస్థలకు లేదా రాష్ట్రంలోని ఇతర స్థానిక సంస్థలకు లేదా ఏదేని ఇతర ప్రభుత్వ శాఖకు లేదా అందు నిమిత్తము రూపొందించబడిన మార్గదర్శకములకు లోబడి ఏజెన్సీని నియమించడానికి ప్రభుత్వము అధికారమును కలిగివుండవలెను.

(ఇ) ప్రధాన చట్టపు అధ్యాయము-IX క్రింద భూసమీకరణ పథకమునకు తమ భూములను ఇచ్చిన వ్యక్తి లేదా వ్యక్తులు అధ్యాయము-IX క్రింద వారిలో నిహితమైన అన్ని హక్కులు కలిగివుండడానికి అర్హులై ఉందురు. (ఇందు ఇటు పిమ్మట "పథకముగా" పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ రాజధాని నగర భూ సమీకరణ పథకముతో సహా, తిరిగి ఇచ్చు హక్కుకు పరిమితము కాకుండా (రూపకల్పన మరియు అమలు) నియమములు, 2015, అయితే అభివృద్ధి చేయబడిన/తిరిగి ఏర్పాటు చేయబడిన ప్లాటు :

అయితే, పథకము క్రింద అసైను చేయబడినట్టి తమ భూమిని అప్పగించిన వ్యక్తి లేదా వ్యక్తులు పట్టా భూములను ఇచ్చిన ఇతరులతోపాటు అభివృద్ధి చేయబడిన ప్లాటును పొందడానికి హక్కు కలిగివుందురు :

అంతేకాకుండా, ఈ పథకములో నిర్ణయించినట్లుగా గడువుకు మించి అదనంగా ఐదు సంవత్సరములతో సహా మిగిలివున్న గడువుకు గాను కుటుంబము ఒక్కంటికి నెలకు రూ. 5,000/-ల మొత్తమును భూమిలేని పేదలకు చెల్లించవలెను;

అంతేకాకుండా ఇంకనూ, 10వ సంవత్సరపు వార్షిక యాన్యుటీకి సమానముగా సంవత్సరానికి నిర్ణయించిన మొత్తముగా పథకములో నిర్ణయించిన గడువుకు మించి అదనంగా ఐదు సంవత్సరములకు గాను వార్షిక యాన్యుటీని భూ సమీకరణ రైతులకు చెల్లించవలెను.

(ఎఫ్) ప్రధాన చట్టము యొక్క 2(41) పరిచ్ఛేదము క్రింద నిర్వచించబడినట్టుగా ఎపిసిఆర్‌డిఎచే జారీ చేయబడిన బదిలీ చేయబడిదగు అభివృద్ధి హక్కులు ఎఎమ్ఆర్‌డిఎచే జారీచేయబడినట్లుగానే భావించబడవలెను.

(జి) ప్రధాన చట్టము యొక్క భూ సమీకరణ పథకపు భూమికి సంబంధించి మరియు స్వాధీనము చేసుకొనబడినట్టియు అధ్యాయము-IX క్రింద ప్రభుత్వమునందు నిహితమైన ఏదేని భూమి అందు కొనసాగించబడిన రుణాధిభారములేవీ లేకుండా ప్రభుత్వము తరపున ఎఎమ్ఆర్‌డిఎ పనిచేస్తుంది.

(హెచ్) ప్రధాన చట్టము క్రింద మినహాయింపులను మంజూరుచేస్తూ ఎపిసిఆర్‌డిఎ జారీచేసిన ఏదైనా ఉత్తరువు అమలులో కొనసాగవలెను.

(ఐ) ప్రధాన చట్టము క్రింద అమలులో ఉన్న రాజధాని ప్రాంతానికి సంబంధించి, పట్టణ ప్రణాళిక పథకాలతో సహా అన్ని బృహత్ ప్రణాళికలు, జోనల్ అభివృద్ధి ప్రణాళికలు మరియు రద్దు అయ్యే తేదీనాటికి మనుగడలో ఉన్నవి, ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ ప్రాంతము మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల చట్టము, 2016 క్రింద ఎఎమ్ఆర్‌డిఎ ద్వారా రద్దు చేయనిదే లేదా సవరించనిదే విహితపరచబడిన భూమి వినియోగ ప్రయోజనాలకోసం అమలులో ఉండుట కొనసాగవలెను.

(జె) ప్రధాన చట్టములోని 28(1) పరిచ్ఛేదము క్రింద ఎపిసిఆర్‌డిఎ ద్వారా జారీచేయబడిన బాండులు మరియు ఆర్థిక సాధనాలు ఎఎంఆర్‌డిఎ ద్వారా జారీచేయబడినట్లుగా భావించవలెను మరియు అట్టి సాధనముల నిబంధనలను అనుసరించి విమోచనము గావించబడవలెను.

(కె) వినియమములు, రూపొందించబడిన స్థాయి ఉత్తరువులు మరియు ప్రధాన చట్టములోని 130వ పరిచ్ఛేదము క్రింద వీలు కల్పించిన భూముల కేటాయింపుకు సంబంధించి, ప్రధాన చట్టము ప్రకారం చేసుకొన్న ఒప్పందాలు అమలులో కొనసాగవలెను. సదరు కార్యకలాపము యొక్క తదుపరి వినియమము ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ ప్రాంతము మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల చట్టము, 2016 యొక్క నిబంధనల ద్వారా తగురీతిగా నిర్వహించబడిన ఎఎంఆర్‌డిఎచే చేపట్టబడవలెను:

అయితే, భవిష్యత్తులో భూమి కేటాయింపులు అన్ని ఎఎంఆర్‌డిఎ సముచితమని భావించిన వాటిని ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ ప్రాంతము మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థలచట్టము, 2016 యొక్క నిబంధనలు మరియు ఈ విషయములో విహితపరచబడినట్టి వినియమములద్వారా నిర్వహించబడవలెను.

(ఎల్) ఎపిసిఆర్‌డిఎ ద్వారా లేదా దానితో చేసుకున్న అన్ని కాంట్రాక్టులు మరియు కుదుర్చుకున్న ఒప్పందాలన్ని మరియు నేటివరకు చేరియున్నవి ఎఎంఆర్‌డిఎ ద్వారా లేదా దానితో చేసుకున్నట్లు భావించబడవలెను.

(ఎమ్) ప్రధాన చట్టము క్రింద చెల్లింపుల నిమిత్తము ఎపిసిఆర్‌డిఎచే నిర్వహించబడిన సామాజిక భద్రతా నిధి, ఎఎంఆర్‌డిఎచే నిర్వహించబడవలెను.

4. ప్రభుత్వము మరియు ఎఎంఆర్‌డిఎ ఆర్థిక సామర్థ్య సాధనాల మేరకు మరియు అభివృద్ధి వికేంద్రీకరణకు స్థిరమైన విధానంతో ఎఎంఆర్‌డిఎలో చేరివున్న ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడానికి ప్రయత్నము చేయవలెను. (అమరావతి మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి.)

5. పెండింగ్‌లో ఉన్న ఏవైనా శాసనబద్ధ చర్యలు లేదా ఈ చట్టము రద్దు సరిగ్గా ప్రారంభానికి ముందు ఉన్న కారణచర్యలేదా ఎపిసిఆర్‌డిఎ ద్వారా లేదా దానిపై వ్యవహరిస్తున్న ఎవరైనా వ్యక్తి కొనసాగబడవచ్చును మరియు ఎఎంఆర్‌డిఎ ద్వారా లేదా దానిపై అమలు చేయబడదగి ఉండవలెను. (శాసనబద్ధ చర్యలు.)

రాయితీ, పన్ను మినహాయింపులు మొదలైనవి.

6. ప్రధాన చట్టములోని 4వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటుచేయబడినట్లుగా ఎపిసిఆర్‌డిఎకి మంజూరుచేసిన అన్ని ఆర్థిక మరియు ఇతర రాయితీలు, పన్ను మినహాయింపులు, లైసెన్సులు, ప్రయోజనాలు, విశేషాధికారములు మరియు మినహాయింపులకు వ్యవహారాలకు సంబంధించి మరియు ప్రస్తుతం అమలులో ఉన్న ఏదేని శాసనం క్రింద తన కార్యకలాపాలు మరియ వ్యవహారాలు ఎఎంఆర్‌డిఎకి మంజూరు చేయబడినట్లుగా భావించబడవలెను.

నిర్వహించబడుటకు పూచీ.

7. చట్టపు రద్దుతో సంబంధం లేకుండా ఏదైనా రుణం, కౌలు, ఆర్థిక లేదా ఇతర సహాయానికి సంబంధించి, ఎపిసిఆర్‌డిఎ పేరిట ఇచ్చిన ఏదైనా హామీని ఎఎంఆర్‌డిఎకి సంబంధించిన నిర్వహణగా కొనసాగించబడవలెను.

చిక్కులను తొలగించుటకు అధికారము.

8. (1) ఈ చట్టపు నిబంధనలు అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో ప్రభుత్వము ఉత్తరువు ద్వారా ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేని ఆ చిక్కును తొలగించుటకు అవసరమని లేదా తాము ఉపయుక్తమని తలచునట్టియు ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేని దేనినైననూ చేయవచ్చును:

అయితే, ఈ చట్టపు ప్రారంభ తేదీ నుండి రెండు సంవత్సరములు గడచిన తరువాత అట్టి ఏ ఉత్తరువును చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువు దానిని చేసిన వెంటనే శాసనమండలి యొక్క ప్రతి సదనము సమక్షంలో ఉంచబడవలెను.

బొత్స సత్యనారాయణ,
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖమంత్రి.

## ఉద్దేశాలు-కారణాలు

1956వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటం ఆనాటి గందరగోళ సంఘటనలలో ఒకటి. ఆ విధంగా ఏర్పాటు చేయబడిన రాష్ట్రం, 1969లో తెలంగాణ ఆందోళన, 1971లో జై ఆంధ్ర ఉద్యమం మరియు 21వ శతాబ్ది ప్రారంభంలో మరో తెలంగాణ ఆందోళనకు దారితీసిన సంఘటనలు రాష్ట్ర ప్రజలందరి ఆకాంక్షలను తీర్చలేదు. తదుపరి, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెలంగాణ మరియు అవశిష్ట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా విభజించడం ద్వారా ఉత్పన్నమయిన సంఘటనలు, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలందరినీ సాంస్కృతికంగా, మానసికంగా సంఘటితపరచడంలోనూ మరియు అభివృద్ధి ఫలాలను పంచడంలోనూ రాష్ట్రం విఫలమైందని తెలియచేసాయి.

రాష్ట్రవిభజన జరిగినవెనువెంటనే,వివిధ పరిపాలనఅంశాలకు సంబంధించిరాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రత్యేకించి, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని 6వ పరిచ్ఛేదం క్రింద నియమించబడిన కె.ఎస్.శివరామక్రిష్ణన్ కమిటీ వంటి శాసనబద్ధ కమిటీచేసిన సిఫారసులను ఖాతరు చేయకుండా రాష్ట్ర రాజధానిని ఏర్పాటు చేయడానికి తీసుకున్న నిర్ణయ విధానం ప్రజలలో ఆందోళనకు దారితీసింది. ఇతర ప్రాంతాల ఆర్థిక అభివృద్ధి లేకుండా చేయడానికి రాజధాని ప్రాంతానికి పరిమితం చేసిన అన్ని పరిపాలన విభాగాలు మరియు అభివృద్ధి విధానాలతో ఏకీకృత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుసరించిన అదే నమూనాయొక్క ప్రతిరూపంలో అనుసరించిన పాలనా విధానం శివరామక్రిష్ణన్ కమిటీ నివేదికలో పేర్కొన్నట్టి ఒక 'హనీపాట్'ను ఏర్పాటు చేయడానికి ఉద్దేశించడమైనది.

రాష్ట్రాభివృద్ధిలో సమాన భాగస్వామ్యాన్ని మరియు అభివృద్ధి ఫలాలకు కూడా హక్కును కోరుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఆవేశాన్ని గమనించిన తరువాత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో పరిపాలనా వికేంద్రీకరణ జరిగేటట్లు చూడటానికి మరియు ఆ విధంగా చేయడంలో ముఖ్యపాత్రను పోషించే ప్రభుత్వ విభాగాలను వికేంద్రీకరించడానికి గాను, ఈ విషయంలో దానికి సంబంధించి ఒక నిర్మాణాత్మక విధానాన్ని రూపొందించడానికి ముందుగా నిపుణులు మరియు ఇతర స్టేక్ హోల్డర్ల అభిప్రాయాలను కోరింది.

ఇప్పటి వరకు మొదలు పెట్టిన అభివృద్ధి ప్రణాళికలను సమీక్షించడానికి మరియు రాజధానితో సహా రాష్ట్ర సమగ్రాభివృద్ధి కొరకు ఒక సమగ్రమైన అభివృద్ధి వ్యూహాన్ని సూచించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 13-9-2019 తేదీగల జి.ఒ.ఆర్‌టి.నెం.585 ద్వారా విచారణ నిబంధనలతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. అదే సమయంలో ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు ఒక సమగ్రమైన అభివృద్ధి వ్యూహాన్ని ఏర్పాటు చేయడానికి మరియు ఒక వ్యూహాత్మక కార్యక్రమ నిర్వహణ మద్దతుకు ఒక రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి చేయడానికై సదరు ప్రాజెక్టును మెస్సర్స్ బోస్టన్ కన్సల్టెన్సీ గ్రూప్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించింది.

తదుపరి, 24-12-2019వ తేదీన శ్రీ కె.టి.రవీంద్రన్ సమర్పించిన నిపుణుల కమిటీ నివేదికలను పురస్కరించుకొని ప్రభుత్వం బోస్టన్ కన్సల్టెన్సీ గ్రూపు సిఫారసులను పరిగణనలోకి తీసుకుంటూ అభివృద్ధి వికేంద్రీకరణ ఉద్దేశ్యంపై నిపుణుల కమిటీ సిఫారసులను పరిశీలించడానికి గాను, 29-12-2019 తేదీగల జి.ఒ.ఎంఎస్‌నెం.159 ద్వారా ఒక హైపవర్ కమిటీని నియమించింది. బోస్టన్ కన్సల్టెన్సీ గ్రూపు 3-1-2020 తేదీన తన నివేదికను సమర్పించింది.

ఆ విధంగా ఏర్పాటు చేయబడిన హైపవర్ కమిటీ తెలుగు ప్రజల చారిత్రాత్మక నేపథ్యం, ఆంధ్రప్రదేశ్ ఏకీకృత రాష్ట్రంలోని గత ఆందోళనలతో సహా ఈ విషయానికి సంబంధించిన అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత కమిటీలు చేసిన అన్ని నివేదికలను పరిశీలించి, అమరావతి ప్రాంతంలోని రైతులను కలిసి మాట్లాడిన తరువాత మరియు ఈ విషయంలో చేసిన విన్నపాలను పరిగణనలోకి తీసుకుంటూ 17-1-2020 తేదీన ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. హైపవర్ కమిటీ ఇతర విషయాలతో పాటు ఈ క్రింది విధంగా అభిప్రాయపడింది:

(i) చారిత్రాత్మకంగా అవశిష్ట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మూడు ప్రాంతాలు ప్రత్యేకమైన మరియు వేరువేరు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు అభివృద్ధి పరిమాణాలను కలిగి ఉన్నాయి. ప్రాంతీయ అసమానతలు, సమానాభివృద్ధి లేకపోవడం అనేవి రాష్ట్రంలో అశాంతికి దారితీస్తూ రాష్ట్ర జనాభాలోని వివిధ వర్గాల మధ్య సమాన అభివృద్ధిని కోల్పోయామన్న తీవ్ర భావనను కలుగచేసాయి.

(ii) వివిధ ప్రాంతాలలోని ప్రజలు సామాజిక, ఆర్థిక, ప్రగతి ఫలాలను సమానంగా అనుభవించేలా చూడటానికి గాను విభజనచేసిన అభివృద్ధి మరియు వికేంద్రీకరించబడిన పరిపాలనపై శ్రద్ధవహించడానికి ఒక తార్కిక పరిష్కారం ఉంటుంది.

(iii) కమిటీ, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల యొక్క ప్రాంతీయ ఆకాంక్షలను తగిన విధంగా గౌరవిస్తూ, చారిత్రాత్మక నిబద్ధతలు మరియు ప్రాంతీయ ఆకాంక్షలను సమతుల్యం చేయడంపై నొక్కి వక్కాణించింది.

(iv) ఆర్థిక సామర్థ్యం యొక్క పరిమితమైన సాధనాలు మరియు ఆర్థిక ఒత్తిడి మరియు అవకాశ వ్యయాలతో, హైపవర్ కమిటీ నిర్ణయం చేసిన ఒకే ఒక ప్రాంతంలో అన్ని వనరులను కేంద్రీకరించడం అసమానత్వం అవుతుందని మరియు అభివృద్ధి వికేంద్రీకరణ మరియు సమగ్రాభివృద్ధిలో ప్రవేశపెట్టే ప్రభుత్వ లక్ష్యాలతో అసంగతంగా ఉంటుందని భావిస్తుంది.

విషయాన్నంతటినీ సమగ్రంగా పరిశీలించిన మీదట, హైపవర్ కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఇతర సిఫారసులతో పాటు వికేంద్రీకృత పరిపాలన మరియు విభజనాత్మకమైన అభివృద్ధిని సిఫారసు చేసింది.

హెచ్‌పిసి పరిశీలనలు మరియు దాని సిఫారసులపై సమాలోచించిన మంత్రివర్గం, వాటిని అంగీకరించింది. మరియు సదరు ప్రయోజనానికై అట్టి సిఫారసులను మరియు తదుపరి చర్యను, ఒక చట్టబద్ధమైన మద్దతు మరియు అవసరమైన శాసనబద్ధమైన మద్దతును ఇవ్వడానికి నిర్ణయించింది.

తదనుసారంగా, ప్రభుత్వము ఈ క్రింది విధంగా నిర్ణయించింది,-

(i) రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికై ప్రధానమైన పొదుపు నిబంధనలతో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014 రద్దు చేయడానికి.

(ii) ఏపిసిఆర్‌డిఏకు తదుపరి వచ్చే సంస్థ కొరకు నిబంధనలతో సహా పరివర్తనకాలిక నిబంధనలు మరియు ఆనుషంగికమైన నిబంధనలకు వీలుకల్పించడానికి నిబంధించడం.

ఈ బిల్లు, పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

బొత్స సత్యనారాయణ,<br>
పురపాలక పరిపాలన మరియు<br>
పట్టణాభివృద్ధి శాఖమంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 3 అందులో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావముగల విషయముల కొరకు ఉద్దేశించినదే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

బొత్స సత్యనారాయణ,
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ రద్దు బిల్లు, 2020ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**బొత్స సత్యనారాయణ,**
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖమంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌చార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.